

# ఈ తరం అమ్మాయి

పి.వి.యస్. అచ్యుతవల్లి

"ఇది నిజమా?" లత చెప్పినదాన్ని నమ్మలేనట్లు అడిగాడు నన్ని.

లత 'నన్ని' ముఖంలోకి గుచ్చి చూసింది. "నన్ని" విద్యార్థికాదు. నాలుగు వందలు జీతం తెచ్చుకుంటున్న ఉద్యోగి. బ్రహ్మచారి. లత యం. బి. ఫైనలియర్ లోకి వచ్చిన విద్యార్థిని. 'నన్ని' పూర్తి పేరు నరసింహశాస్త్రి. లత ముద్దుగా "నన్ని" అంటుంది. లత "నన్ని" తను చెప్పిన విషయానికి చూపుతున్న గాభరా చూసి తనలో తను పళ్ళు కొరుక్కుంది. తల కసిగా పంకించింది.




మెంటల్‌గా షాక్ తిన్నట్లయి ఓరకంగా పిచ్చిగా తయారైంది ఆపాప ఎవరన్నా మాట్లాడితే చాలు ఇక అమ్మా అంటూ వాళ్ళని వదలదు. పోనిలెండి ఆ గొడవంతా ఎందుకు. సరోజిని ఊరినుండి వచ్చాక రమ్మని చెప్ప మందమ్మా. " అంటూ మాట మార్చింది కాని నామనసు మాత్రం యింకా పాప చుట్టూనే తిరుగుతుంది. పరధ్యానగా ఏదో మాట్లాడేసి వెళ్ళి పోతానని లేచాను

"ఎవరైనా ప్రేమగా చూస్తే ఆ పిల్ల బాగవుతుందేమో అయినా వాళ్ళుపెంచుకో లేకపోతే ఎవరికన్నా పెంపకానికో లేక పోతే ఏ శరణాలయాల్లోనో చేర్పించ కూడదూ" ఎవరో ఆ పక్క మాట్లాడు కుంటున్నారు

నా మనసులో ఓ ఆలోచన తళుక్కు మంది. ఆ పిల్లను తీసుకెళ్ళి పెంచు కుంటేనో? కాని అంతలోనే మరో ప్రశ్న మెదిలింది ద్వైధీ భావంతో మనసు ఊగిసలాడింది ఆవిడకి వెళ్ళొస్తానని. చెప్పేసి గబ గబా అవతలకి నడిచాను.

ప్రక్కింటి దగ్గరికి వచ్చేసరికి శైలు ఏడుపు వినిపిస్తోంది. మనసు క్షణం విల విల్లాడింది.

ఒంటరి కన్నపిల్లలకి రక్షణ లేని సంఘపు ఇనుప పంజరంలో చిక్కుకొని ఉన్న నేను జాలిగా ఆ యింట్లోకి చూపు మాత్రం విసిరి అక్కడే ఉన్న రిక్షా ఎక్కి బయలుదేరాను.

పెద్దయ్యాక ఆ వెర్రి పిల్లని, ఆ పిల్ల మనసుతో సంబంధం లేకుండా పెరిగిన వయసు తెచ్చే వంపుల కారణంగా పతనం చేసి, వీధుల్లో రాళ్ళు రువ్వి అల్లరి పాలు చేసే సమాజంలో నేనూ ఒక వ్యక్తిని అయినందుకు, నా చేతకాని తనానికి నా మీద నాకే భరించలేనంత అసహ్యం ఆ క్షణంలో కలిగింది. □□